TGTEL/26/A7716

# ఉద్యమ పోరు

UDYAMA PORU

ప్రతి పదం.. పోరాట కదం..

వరంగల్ | సంపుటి : 1 | సంచిక : 35 | సోమవారం | 26.10.2026 | పేజీలు : 8 | వెల : 3 /- | ఎడిటర్ - బండారి సుమంత్

## కండక్టర్ ప్రాణం మీదికి తెచ్చిన 'చిల్లర'!



- కండక్టర్‌ను తోసేసిన ప్రయాణికురాలు
- బస్సు వెనుక టైర్లు ఎక్కడంతో తీవ్రగాయాలు
- భద్రాద్రి జిల్లా మిట్టగూడెం వద్ద ఘటన
- దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి: పొన్నం
- ప్రయాణికురాలిపై కేసు నమోదు చేసిన పోలీసులు

2

## డ్రంకెన్ డ్రైవ్‌లో హల్‌చల్.. కానిస్టేబుల్‌ను కొరికిన ర్యాపిడో డ్రైవర్..



- హైదరాబాద్‌లో డ్రంకెన్ డ్రైవ్‌లో వింత ఘటన
- తనిఖీల్లో పట్టుబడిన ర్యాపిడో డ్రైవర్ అజీజ్
- విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను కొరికిన డ్రైవర్

2

## బాసర ట్రిపుల్ ఐటీకి నీటి కరువు



- నీటి సమస్యతో తరగతులు బంద్
- మరమ్మతులకు నోచుకోని మోటర్లు
- నేటినుంచి ఆన్‌లైన్ తరగతుల నిర్వహణ
- బ్లెండెడ్, హైబ్రిడ్ మోడ్‌లోనూ క్లాసులు

2

# తెలంగాణ పర్యాటకంలో కొరియా పెట్టుబడులకు ఆహ్వానం

### - డిప్యూటీ సీఎం భట్టి

- లక్ష్యం రూ.15,000 కోట్ల పెట్టుబడులు, 3 లక్షల ఉద్యోగాలు
- రూపుదిద్దుకోనున్న 27 పర్యాటక ప్రాంతాలు : సరికొత్త టూరిజం పాలసీ
- సెమీకండక్టర్లు, ఈవీ రంగాల్లోనూ విస్తృత భాగస్వామ్యానికి పిలుపు
- అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తున్న చారిత్రక సంపద

**ఉద్యమపోరు, హైదరాబాద్ :** తెలంగాణ పర్యాటక రంగంలో కొరియా సంస్థల పెట్టుబడులకు విశేష అవకాశాలు ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఆదివారం ఘనంగా నిర్వహించిన కే హార్మనీ ఫెస్టా-కొరియా కల్చర్ డే 2026 వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ నూతన పర్యాటక విధానం 2025-2030 ద్వారా సుమారు రూ.15,000 కోట్ల భారీ పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించడంతో పాటు అదనంగా 3 లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 27 ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు పక్కా ......

2





## రాష్ట్రాన్ని రాహుల్‌కు ఏటీఎంగా మార్చిన రేవంత్..

### : కేటీఆర్

- యథేచ్ఛగా దోచుకుంటున్న కాంగ్రెస్ గద్దలు
- ముఖ్యమంత్రి తమ్ముడి కంపెనీకి భూపందేరం
- రేవంత్‌రెడ్డి పాలనలో హైదరాబాద్ బర్బాద్
- మోకా ఇచ్చిన ప్రజలకు ధోకా చేస్తున్న కాంగ్రెస్
- బీజేపీ డబుల్ ఇంజిన్ అంటే జుమ్లా-హమ్లా
- రెండేండ్లలో కేసీఆర్ సీఎం కావడం పక్కా
- జిబ్రాన్ షరీఫ్ చేరిక కార్యక్రమంలో కేటీఆర్

2

## 'అర్ణబ్'తో కోస్తాంధ్రకు వణుకు

### వాతావరణ శాఖ హైఅలర్ట్

- దూసుకొస్తున్న అతి తీవ్ర తుపాను
- అక్టోబర్ 28న విశాఖ-బాపట్ల మధ్య తీరం దాటే అవకాశం
- బాపట్ల నుంచి విజయనగరం వరకు 8 జిల్లాలపై తీవ్ర ప్రభావం
- గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే సూచన

2



## "మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే". ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

- ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు
- మోదీ అధికారంలోంచి దిగరంటూ పాట్నా సభలో ఓ వ్యక్తి నినాదం
- నినాదం చేసిన వ్యక్తిపై ఖర్గే ఆగ్రహం
- ఖర్గే తీరుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం
- కాంగ్రెస్ నిరాశ, నిస్పృహల్లో ఉందని బీజేపీ నేతల విమర్శలు...



2

## రైస్ మిల్లర్లపై సీఐడీ దాడులు



- నిజామాబాద్, కరీంనగర్, ములుగులో అక్రమాలు
- విజిలెన్స్‌తో కలిసి సోదాలు నిర్వహించిన సీఐడీ
- 16 మిల్లుల్లో సన్నబియ్యం బదులు దొడ్డు బియ్యం సరఫరా
- 14 మంది మిల్లుల యజమానుల అరెస్టు : సీఐడీ డీజీ

2

## రాహుల్ విదేశీ పర్యటనలు దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే : ఎన్వీ సుభాష్ విమర్శలు

- విదేశీ పర్యటనల్లో రాహుల్ రాజ్యాంగ సంస్థలను కించపరుస్తున్నారన్న సుభాష్
- ఎన్నికల్లో ఓటమి ఖాయమనే ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శలు
- కొన్ని వర్గాలను రెచ్చగొట్టి రాజకీయ మనుగడ కోసం చూస్తున్నారని వ్యాఖ్యలు

**ఉద్యమపోరు, హైదరాబాద్ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. తన విదేశీ పర్యటనల ద్వారా భారతదేశంలోని రాజ్యాంగబద్ధ సంస్థలను బలహీనపరిచేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని బీజేపీ అధికార ప్రతినిధి, మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు మనవడు ఎన్వీ సుభాష్ ఆరోపించారు. నేడు ఆయన మాట్లాడుతూ.. పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఒక పద్ధతి ప్రకారం ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. "రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా, ఆయన చుట్టూ ఉన్న ఎకోసిస్టమ్‌లో ఏదో మార్పు వస్తుంది. ప్రతిపక్ష నేతగా ఆయన నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు, కానీ దానికి బదులుగా రాజ్యాంగం, ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ వంటి వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఏదో ఒకరోజు వారు మీడియాపై కూడా వ్యాఖ్యలు చేస్తారు. ఆయన విదేశాలకు వెళ్లి ఇక్కడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు" అని సుభాష్ అన్నారు......



2

### సామాన్యుల కృషికి వందనం చేయడమే

# ‘మన్ కీ బాత్’

**- 12 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీ**

**మొదటిపేజీ తరువాయి..** ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కొరియా పెట్టుబడుల ద్వారా ఉపాధి కల్పన, అత్యాధునిక సాంకేతికత బదిలీ, యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని తెలిపారు. పర్యాటకంతో పాటు ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, లైఫ్ సైన్సెస్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పరస్పర భాగస్వామ్యానికి అపార అవకాశాలు ఉన్నాయన్నారు. రామప్ప దేవాలయం, చార్మినార్, నాగార్జునసాగర్ బుద్ధవనం వంటి చారిత్రక ప్రదేశాలు అంతర్జాతీయ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొరియా దేశ రాయబారి లీ సియుంగ్-హో, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కండక్టర్ ప్రాణం మీదికి తెచ్చిన ‘చిల్లర’!

**మొదటిపేజీ తరువాయి..** చిల్లర విషయంలో ప్రయాణికురాలు, కండక్టర్‌కు మధ్య జరిగిన వివాదంలో మహిళా కండక్టర్ ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన ఘటన భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలంలో ఆదివారం చోటుచేసుకున్నది. అశ్వాపురం సీఐ ఎల్లయ్య కథనం ప్ర కారం.. మణుగూరు నుంచి భద్రాచలం వెళ్తు న్న ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులో మౌనిక అనే ప్రయాణికురాలు తన కుమారుడితో కలిసి ఎక్కింది. అశ్వాపురం మండలం మిట్టగూడెం లో దిగేందుకు తన కుమారుడికి హాఫ్ టికెట్ ఇవ్వాలంటూ కండక్టర్ ప్రవళికకు రూ.100 నోటు ఇచ్చింది. చిల్లర విషయంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో ప్రయాణికురాలిపై అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కండక్టర్ భావించింది. ఈ మేరకు మిట్టగూడెం స్టాప్‌లో ప్రయాణికురాలిని బస్సు దిగనివ్వకుండా కండక్టర్ డోరు వద్ద నిలువరించింది. బస్‌స్టాప్ దాటిపోతుండటంతో మహిళా కండక్టర్‌ను సదరు ప్రయాణికులు నెట్టివేసింది. దీంతో కండక్టర్.. బస్సు డోర్ నుంచి రోడ్డుపై పడిపోగా ఆమె కుడి కాలు పైనుంచి బస్సు వెనుక టైర్లు ఎక్కడంతో కాలు నుజ్జునుజ్జయింది. ఎడమ కాలుకు తీవ్ర గాయమైంది. స్థానికులు, తోటి ప్రయాణిలు స్పందించి 108 అంబులెన్స్ ద్వారా కండక్టర్‌ను భద్రాచలం ఏరియా దవాఖానకు తరలించారు. అశ్వాపు రం పోలీసులు ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకున్నారు. మణుగూరు డీఎం ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నట్టు అశ్వాపురం సీఐ ఎల్లయ్య తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి నీటి కరువు

**మొదటిపేజీ తరువాయి..** నిర్మల్ జిల్లా బాసరలోని ట్రిపుల్ ఐటీకి నీటి దెబ్బ తగిలింది. రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్‌జ ీయూకేటీ)లో తాగునీటి సమ స్య తలెత్తడంతో యాజమాన్యం ఇటీవల దస రా సెలవులను పొడిగించింది. తాజాగా ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు 2026-27 సెమిస్టర్-1కు సం బంధించి ఆన్‌లైన్, బ్లెండెడ్, హైబ్రిడ్ మోడ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. నూతన షెడ్యూల్‌ను అనుసరించి సోమవారం నుంచి పీయూసీ-1 మొదలు ఈ-4 వరకు ఆన్‌లైన్ తరగతులు ప్రారంభంకానున్నాయి. నవంబర్ 17 వరకు ఆన్‌లైన్‌లోనే సిలబస్ పూర్తి చేయాలని నిర్ణయించింది. క్యాంపస్‌కు విద్యార్థులు తిరిగి వచ్చే తేదీలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా తీసుకున్న నిర్ణయానికి సహకరించాలని కోరింది. బాసర ట్రిపుల్ ఐటీలో సుమారు 9వేల మంది విద్యార్థులు చదువుతుండగా.. రోజుకు దాదాపు 25 లక్షల లీటర్ల నీరు అవసరమని తెలుస్తున్నది. గోదావరి నది నుంచి ఇంటెక్ వెల్ ద్వారా ట్రిపుల్ ఐటీకి నీటిని సరఫరా చేస్తుండగా మూడు మోటర్లలో ఒక దాంట్లో సమస్య తలెత్తింది. దీంతో నీరు సరిపోదని గుర్తించి ఇటీవల సెలవులు పొడిగించినట్టు తెలుస్తున్నది. ప్రధానంగా గోదావరి నదిలోని సంపులో మూడు మోటర్లు నడిస్తేనే సమస్య పరిష్కారం అవుతుంది. కానీ.. ఇక్కడి మూడు మోటర్లు పాడయ్యాయి. దసరా సెలవులు ముగియడంతో ఒక మోటర్‌కు మరమ్మతులు చేశారు. దీంతో గోదావరి నది నుంచి ఇంటెక్ వెల్ ద్వారా క్యాంపస్‌లోని చెరువులోకి నీటిని తరలిస్తున్నారు. ఒక మోటర్‌తో చెరువు నింపి నీరందించడం కష్టమవుతున్నది. ఈ నీరు కేవలం బోధన సిబ్బందికి మాత్రమే సరిపోతాయని పలువురు పేర్కొంటున్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో హల్‌చల్..
### కానిస్టేబుల్‌ను కొరికిన ర్యాపిడో డ్రైవర్..

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ నగరంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా ఓ విచిత్ర ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో పట్టుబడిన ఓ ర్యాపిడో డ్రైవర్, విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేసి, కొరికి హల్‌చల్ చేశాడు. ఈ ఘటన చంద్రాయణగుట్ట సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. ట్రాఫిక్ పోలీసులు చంద్రాయణగుట్ట వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అజీజ్ అనే ర్యాపిడో డ్రైవర్‌ను ఆపి పరీక్షించగా, అతడు మద్యం సేవించినట్లు తేలింది. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు యత్నించిన అజీజ్, ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను కొరికాడు.అంతటితో ఆగకుండా రోడ్డుపై గట్టిగా అరుస్తూ హంగామా సృష్టించాడు. దీంతో అప్రమత్తమైన ఇతర పోలీసులు వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసుపై దాడి చేసినందుకు అజీజ్‌పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి పోలీసుపైనే దాడికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది.

# రాహుల్ విదేశీ పర్యటనలు దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే

### రాహుల్ పై ఎన్వీ సుభాష్ విమర్శలు

**మొదటిపేజీ తరువాయి..** బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేత దేశంలోనే ఉండి, పార్టీ కార్యకర్తలతో, ప్రజలతో మమేకం కావాలని ఆయన సూచించారు. "విదేశాల నుంచి తిరిగి వచ్చాక, ఏమాత్రం సంబంధం లేని విషయాలు మాట్లాడుతూ కొన్ని వర్గాల ప్రజలను రెచ్చగొడుతున్నారు. రాబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో ఆయన ఓటముల సెంచరీ కొట్టడం ఖాయం" అని ఎద్దేవా చేశారు. రాజకీయ మనుగడ కోసం రాహుల్ గాంధీ మతపరమైన, సామాజికపరమైన సున్నితమైన అంశాలను రెచ్చగొడుతున్నారని, ఇది ఆందోళన కలిగించే విషయమని సుభాష్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం ఖాయమని తెలిసే, ఓటమికి సాకులు సిద్ధం చేసుకుంటున్నారని ఆరోపించారు. "ఎన్నికల్లో ఓటమి తర్వాత ఈవీఎంల వలనో, ఇతర కారణాల వలనో ఓడిపోయామని చెప్పడానికి ఆయన ఇప్పటినుంచే పునాదులు వేస్తున్నారు" అని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన గొప్ప ప్రతిపక్ష నేతల మాదిరిగా రాహుల్ గాంధీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సుభాష్ డిమాండ్ చేశారు. "రాహుల్ గాంధీ బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా మెలగాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఆయన పూర్వీకులు ఈ దేశాన్ని పాలించారు. కానీ వారెవరూ ఇలా ప్రవర్తించలేదు" అని సుభాష్ వ్యాఖ్యానించారు.

# "మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే"..
## ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

**మొదటిపేజీ తరువాయి..** ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారితీశాయి. బీహార్ రాజధాని పాట్నాలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ తండ్రిని ప్రస్తావిస్తూ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర స్థాయిలో మండిపడింది. కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు ఖర్గే తీరును తీవ్రంగా ఖండించారు. బీహార్ తొలి ముఖ్యమంత్రి శ్రీకృష్ణ సింగ్ 139వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సభలో ఖర్గే ప్రసంగిస్తుండగా, ప్రేక్షకుల మధ్యలో ఉన్న సంతోష్ సింగ్ అనే వ్యక్తి "మోదీ నహీ జాయేగా" (మోదీ అధికారంలోంచి దిగరు) అని గట్టిగా అరిచాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఖర్గే, "మోదీ కా బాప్ భీ జాయేగా" (మోదీ ఏంటి.. మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ మూడుసార్లు వ్యాఖ్యానించారు. ఆ వెంటనే కాంగ్రెస్ కార్యకర్తలు సంతోష్ సింగ్ ను చుట్టుముట్టి, చితకబాది సభా ప్రాంగణం నుంచి బయటకు పంపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం ముదిరింది. ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు. "ప్రధాని మోదీపై, ఆయన తండ్రిపై దూషణలకు దిగుతూ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు హుందాతనాన్ని కోల్పోతోం ది. వరుస ఓటములతో నిరాశ, నిస్పృహల్లో ఉన్న కాంగ్రెస్ ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతోంది" అని విమర్శించారు. గతంలో మోదీ తల్లిని, ఆయన పేదరికాన్ని అవమానించారని గుర్తుచేశారు. కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా కూడా ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. "ప్రధాని మోదీకి దేశవిదేశాల్లో పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు ద్వేషపూరిత రాజకీయాలు చేస్తున్నారు. 140 కోట్ల మంది ప్రజలు ఎన్నుకున్న ప్రధానిని, ఆయన కుటుంబాన్ని అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడమే" అని అన్నారు. బీజేపీ నేతలు తుహిన్ సిన్హా, గిరిరాజ్ సింగ్, నితిన్ నబిన్ తదితరులు కూడా ఖర్గే వ్యాఖ్యలను తప్పుబట్టారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై చర్చించే అంశాలు లేనప్పుడే ప్రతిపక్షాలు ఇలా వ్యక్తిగత దాడులకు దిగుతాయని, ప్రజలు దీనిని గమనిస్తున్నారని, తగిన సమయంలో సమాధానం చెబుతారని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

# ‘అర్ణబ్’తో కోస్తాంధ్రకు వణుకు
## వాతావరణ శాఖ హైఅలర్ట్

**మొదటిపేజీ తరువాయి..** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి ‘అర్ణబ్’ తీవ్ర తుఫానుగా మారనున్నదని వాతావరణ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కోస్తాంధ్ర జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ హై అలర్ట్ ప్రకటించింది. విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అంచనా ప్రకారం.. ఈ తుఫాను కాకినాడ-నర్సాపురం మధ్య కోనసీమ ప్రాంతం గుండా తీరందాటే పరిస్థితులు ఉన్నాయ ని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో గంటకు దాదాపు 140 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నదని హెచ్చరించింది. తుఫాను తీవ్రత కారణంగా కోస్తాంధ్ర వ్యాప్తంగా కుంభ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నదని, కొన్ని ప్రాంతాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నదని తెలిపిం ది. లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తం గా ఉండాలని సూచించింది.

## రాష్ట్రాన్ని రాహుల్‌కు ఏటీఎంగా మార్చిన రేవంత్ : కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి..** కేసీఆర్ పాలనలో తెరిపినపడ్డ తెలంగాణను కాంగ్రెస్ ముఖ్యమంత్రి, మంత్రులు లూటీలో పోటీపడుతూ తెర్లుచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలోని రాహుల్‌గాంధీ తెలంగాణను ఏటీఎంలా మార్చుకున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి ఏటీఎం కార్డులా వ్యవహరిస్తున్నారని, ఇద్దరూ కలిసి అడ్డగోలుగా దోపిడీ చేస్తూ తెలంగాణ సంపదను కొల్లగొడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోఖా ఇస్తే మూడేండ్లుగా ఆ పార్టీ ధోకా చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ గడ్డపై నిలబడి 420 హామీలిచ్చిన రాహుల్‌గాంధీ పత్తాలేకుండా పోయారని దెప్పిపొడిచారు. దేశమంతా తిరుగుతున్న ఆయన కోసం నాడు అశోక్‌నగర్‌లో చాయ్ తాగించిన యువకులు ఎదురుచూస్తున్నారని, జాబ్ క్యాలెండర్ అమలు చేయని ఆయనకు ముఖం చెల్లడంలేదని చురకలంటించారు. రేవంత్ ప్రభుత్వం పంపుతున్న సొమ్ములు తీసుకుంటూ రాహుల్ మౌనంగా ఉంటున్నారని మండిపడ్డారు. ఖైరతాబాద్‌కు చెందిన మైనారిటీ యువనేత జిబ్రాన్ షరీఫ్ ఆదివారం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్‌లో చేరగా ఆయనకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలు, ఎన్నికల హామీల ఎగవేత, కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక విధానాలపై వివరించారు. పింఛన్లను రెట్టింపు చేస్తామని, యువతులకు స్కూటీలు ఇస్తామని, రైతులకు ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని హామీలు గుప్పించిన కాంగ్రెస్, ఆచరణలో దారుణంగా విఫలమైందని విమర్శించారు. హామీల అమలు.. వరుస స్కామ్‌ల గురించి ప్రశ్నిస్తే రేవంత్‌రెడ్డి తిట్లు..అక్రమ కేసులతో బెదిరింపులకు దిగుతున్నాడని దుయ్యబట్టారు. ఆయనపెట్టే కేసులకు భయపడేది లేదని, బరాబర్ గల్లాపట్టి అడుగుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనే సత్తా బీజేపీకి లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రధాన ప్రతిక్షంగా ప్రజాసమస్యలపై కొట్లాడుతున్నది బీఆర్ఎస్సేనని స్పష్టంచేశారు. కరువుతో ప్రజలు అల్లాడుతుంటే రేవంత్‌రెడ్డి చిల్లరగా మాట్లాడి బీఆర్ఎస్‌పై నెపంనెట్టి తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. నీళ్లు, కరెంట్ ఉన్నా ఇవ్వడం చేతగాకే పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కన్నెపల్లికి వెళ్లి నీళ్లను చూపిస్తే కేసీఆర్‌కు పేరొస్తుందనే ఎత్తకుండా ప్రజలను ఇబ్బందుల పాలుచేస్తున్నారని విమర్శించారు. నీళ్లు ఎత్తవచ్చని చెప్పిన పాపానికి రిటైర్డ్ ఇంజినీర్‌కు బెల్ట్‌ట్రీట్‌మెంట్ ఇస్తానని బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు.

# రైస్ మిల్లర్లపై సీఐడీ దాడులు

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్రంలో సన్న ధాన్యం కేటాయింపుల నుంచి బియ్యం సరఫరా వరకు అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలపై తెలంగాణ సీఐడీ మూడు కేసులు నమోదు చేసింది. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు సన్నబియ్యం సరఫరా చేయాల్సి ఉండగా.. కొన్ని రైస్‌మిల్లులు నాసిరకం, దొడ్డు బియ్యం సరఫరా చేసినట్టు ప్రాథమిక విచారణలో వెల్లడైందని సీఐడీ పేరొన్నది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు మూడు క్రిమినల్ కేసులు నమోదు చేసి, 14 మంది మిల్లర్లను అరెస్టు చేసినట్టు సీఐడీ డీజీ చారుసిన్హా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 వానకాలంలో తెలంగాణ ప్రభుత్వం 71.86 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించింది. ఎఫ్‌సీఐకి 59.60 లక్షల టన్నుల బియ్యం సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నది. సన్నధాన్యం కేటాయింపులు పొందిన కొందరు మిల్లర్లు.. ఆ ధాన్యాన్ని బహిరంగ మారెట్‌కు తరలించి, దాని స్థానంలో తకువ ధరకు లభించే దొడ్డుబియ్యాన్ని పాలిష్ చేసి సరఫరా చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఇందులో రాష్ట్రం వెలుపలి నుంచి సేకరించిన బియ్యం కూడా ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో సివిల్ సైప్లె కార్పొరేషన్ జనరల్ మేనేజర్ (ప్రొక్యూర్‌మెంట్) ఈ నెల 24న ఫిర్యాదు చేశారు. దీంతో ప్రధానంగా ఆరోపణలు వచ్చిన నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని 16 రైస్ మిల్లులు సన్న రకం బియ్యం కేటాయింపులకు బదులుగా 3,385.820 టన్నుల దొడ్డుబియ్యాన్ని సరఫరా చేసినట్టు సీఐడీ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సరఫరాల కారణంగా సన్నబియ్యానికి వర్తించే బో నస్ పరంగా ప్రభుత్వానికి సుమారు రూ.1.69 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. ఇదే వ్యవహారంలో మరో 45,414.833 టన్నుల ధాన్యాన్ని బియ్యంగా మార్చేందుకు కేటాయింపులు జరిగినట్టు సీఐడీ పేరొన్నది. ఈ పరిమాణంలోనూ సన్నబియ్యం స్థానంలో దొడ్డుబియ్యాన్ని సరఫరా చేస్తే బోనస్ రూపంలో ప్రభుత్వంపై సుమారు రూ.242 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉన్నదని అంచనా వేసింది. అయితే, పౌరసరఫరాల శాఖ అధికారులు సకాలంలో జోక్యం చేసుకొని సరఫరా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడంతో మరింత నష్టం జరుగకుండా అడ్డుకున్నట్టు సీఐడీ తెలిపింది. ఈ రెండు అంశాలకు సంబంధించి పేరొన్న అంచనాలను కలిపితే సుమారు రూ.243.69 కోట్ల మేర ఆర్థిక ప్రభావం ఉన్నట్టు స్పష్టమవుతున్నది. అయితే, ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, వాస్తవ నష్టాన్ని దర్యాప్తులో నిర్ధారించాల్సి ఉన్నదని సీఐడీ అధికారులు తెలిపారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్‌ఫోర్స్ (ఈటీఎఫ్) బృందాలు నిర్వహించిన తనిఖీల అనంతరం సేకరించిన బియ్యం నమూనాలను ప్రయోగశాలల్లో పరీక్షించినట్టు సీఐడీ వెల్లడించింది. పరిశీలించిన కేసుల్లో సరఫరా చేసిన బియ్యం.. కేటాయింపుల్లో నిర్దేశించిన సన్న రకం ప్రమాణాలకు అనుగుణంగా లేదని పరీక్షల్లో తేలిందని పేరొన్నది

# హర్షితకు చల్లా అభినందనలు..



**ఉద్యమపోరు, పరకాల, అక్టోబర్ 25 :** పరకాల నియోజకవర్గం దామెర మండల కేంద్రానికి చెందిన గుండా రజిత–శ్రీనివాస్ దంపతుల కుమార్తె హర్షిత మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించిన సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హర్షిత వైద్య విద్యలో రాణించి, భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఆమె విజయం తల్లిదండ్రులతో పాటు గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నెక్కొండ బస్టాండ్ సమీపంలో ఎండు గంజాయి పట్టివేత



**ఉద్యమపోరు, నెక్కొండ, అక్టోబర్ 25 :** నెక్కొండ బస్టాండ్ సమీపంలో ఎండు గంజాయి పట్టివేత. వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించిన ముగ్గురు వ్యక్తులు. ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు. పరారైన మరో ఇద్దరు నిందితులు. పట్టుబడ్డ వ్యక్తి నుంచి సుమారు రూ. 6 లక్షల విలువైన 12 కిలోల ఎండు గంజాయి, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం. పట్టుబడ్డ నిందితుడు మహారాష్ట్రకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ నితిన్ న్యాను షిండేగా గుర్తింపు. ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపిన పోలీసులు.

# జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ విజేత కార్తీక్‌కు ఘన సన్మానం

- చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి
- కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహ రాములు



**ఉద్యమపోరు, వరంగల్, అక్టోబర్ 24 :** ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రెండు బంగారు పతకాలు, రెండు రజత పతకాలు సాధించి వరంగల్ నగరానికి గుర్తింపు తీసుకొచ్చిన రంగశాయిపేటకు చెందిన నాగపురి కార్తీక్‌ను కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కార్తీక్ స్వగృహానికి వెళ్లిన కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహ రాములు, కోలా రాము, బక్కీ శ్రీధర్, కర్రె రాజ్‌కుమార్, దామర కొండ నిరంజన్ తదితరులు ఆయనను శాలువాలతో సత్కరించి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు మండల నరసింహ రాములు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కార్తీక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్తీక్ సాధించిన విజయాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని, క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని వారు పేర్కొన్నారు.

# నర్సంపేట నెహ్రూ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం..

- బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి
- బీఆర్ఎస్ కౌన్సిలర్ల డిమాండ్



**ఉద్యమపోరు, నర్సంపేట, అక్టోబర్ 25 :** నర్సంపేట పట్టణంలోని అంగడి సెంటర్ ప్రధాన కూడలిలో నెహ్రూ విగ్రహం సమీపంలో ఈరోజు తెల్లవారుజామున సుమారు 4 నుంచి 5 గంటల మధ్య అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగినట్లు భావిస్తున్న ఈ ప్రమాదంలో రెండు దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ.80 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా. ప్రమాద విషయం తెలుసుకున్న నర్సంపేట పట్టణ బీఆర్ఎస్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధిత వ్యాపారులను పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు 16 వార్డ్ కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్, 9 వార్డ్ కౌన్సిలర్ కీర్తి దుశ్యంత్ రెడ్డి, 14 వార్డ్ కౌన్సిలర్ బుస శిరీష రాజు మాట్లాడుతూ.. గత నెల రోజులుగా నర్సంపేట పట్టణంలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, విద్యుత్ కోతలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థపై సంబంధిత అధికారులు తగిన పర్యవేక్షణ చేపట్టాలని, ప్రస్తుత అగ్ని ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అగ్నిప్రమాదంలో వ్యాపారులు భారీగా నష్టపోయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే బాధితులను పరామర్శించకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంటనే బాధిత వ్యాపారులను పరామర్శించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఈ ఘటనపై మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ వ్యవస్థలను తనిఖీ చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అగ్నిప్రమాద బాధితులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని వ్యాపారుల భద్రతకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కమ్యూనిస్టు నాయకుడు దండు సమ్మయ్య ముదిరాజ్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన నాయకులు

- పూల మాలలు వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్



**ఉద్యమపోరు, నర్సంపేట, అక్టోబర్ 25 :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం మాదన్నపేట గ్రామానికి చెందిన యంసిపిఐ సీనియర్ నాయకులు నర్సంపేట పులిబిడ్డ, అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ అనుచరుడు దండు సమ్మయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, పి ఆర్ ముదిరాజ్ సేవాసమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ లు సమ్మయ్య పార్థివదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పిఆర్ ముదిరాజ్ సేవా సమితి వ్యవస్థాపకులు పెసరు రాజన్న సహకారంతో దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ లు సమ్మయ్య కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి బిడ్డల శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తూ పేద కుటుంబాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న పెసరు రాజన్న ముదిరాజ్ తో పాటు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్ లతో పాటు ఆ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గొర్రె ప్రభాకర్, మాధన్నపేట కుల పెద్దమనుషులు దండు రామనర్సయ్య, జల్లి ఐలయ్య, దండు రవి, పోలేబోయిన ఆనంద్, దండు రమేష్, గిన్నె వెంకటయ్య, దండు రమేష్ బాబు, దండు తిరుపతి లతో పాటు కుటుంబ సభ్యులు, బందు మిత్రులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్‌తో దేశాభివృద్ధికి స్ఫూర్తి

- 162వ బూత్‌లో 139వ ఎపిసోడ్‌ను వీక్షించిన బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్



**ఉద్యమపోరు, నర్సంపేట, అక్టోబర్ 25 :** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం దేశ ప్రజల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ పేర్కొన్నారు. నర్సంపేట పట్టణంలోని 162వ బూత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి మన్ కీ బాత్ 139వ ఎపిసోడ్‌ను గూడూరు సందీప్ వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు అందించిన సందేశాలను ఆసక్తిగా ఆలకించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు చేస్తున్న సేవా కార్యక్రమాలు, యువత సాధిస్తున్న విజయాలు, వినూత్న ఆవిష్కరణలు, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తుల సేవలను మన్ కీ బాత్ ద్వారా దేశవ్యాప్తంగా పరిచయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడానికి దోహదపడతాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సమాజహితం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా గూడూరు సందీప్ పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి, ప్రజాసేవ, సామాజిక చైతన్యానికి సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో మన్ కీ బాత్ కార్యక్రమం విశేష ప్రాధాన్యత కలిగి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో..... మన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్రబాబు, విజయ్ సింగ్,సామల ప్రవీణ్ కుమార్, కాసుల గణేష్, కొండ్ర తరుణ్ సాయి, బోలకొండ రమేష్,సురేష్ మరియు బూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా : చల్లా ధర్మారెడ్డి



**ఉద్యమపోరు, వరంగల్, అక్టోబర్ 25 :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు పోగుల సంజీవ సోదరుడు కుమార్ అకాల మరణం చెందగా, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా ధర్మారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గట్టికొప్పుల పెంటయ్య మృతిచెందగా ఆయన పార్థివదేహాన్ని సందర్శించి చల్లా ధర్మారెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, అకాల మరణం చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తాగునీటి అవసరాలు తీర్చడమే లక్ష్యం

- దుమ్ముగూడెం ఆనకట్టపై ఒక టీఎంసీ నీటి నిల్వకు చర్యలు
- ఇసుక బస్తాల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలి
- ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి పొదుపుపై ప్రజలకు పిలుపు
- నీటి లభ్యతకు అనుగుణంగా రబీ పంటలు సాగు చేయాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఉద్యమపోరు, భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25 :** ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో ఏర్పడే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని రానున్న వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్టను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఆనకట్టపై ఇసుక బస్తాలతో నీటిని నిల్వ చేసేందుకు చేపడుతున్న పనులను పరిశీలించిన మంత్రి పనుల పురోగతి గోదావరి నీటి ఇన్‌ఫ్లో అవుట్‌ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమ్మగారిపల్లి నుంచి దుమ్ముగూడెం వరకు పడవలో ప్రయాణిస్తూ ఆనకట్ట పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దుమ్ముగూడెం వైపు ఆనకట్టపై ఇసుక బస్తాలతో చేపడుతున్న పనులను మరింత వేగవంతం చేయాలని అవసరమైతే అదనపు కార్మికులను నియమించి పడవలను పెంచి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాస్త్రవేత్తలు వ్యక్తం చేస్తున్న అంచనాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు వ్యవసాయం విద్యుత్ ఉత్పత్తి పారిశ్రామిక రంగం ప్రజారోగ్యం పశుసంపదపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలను భయాందోళనలకు గురిచేయడం తమ ఉద్దేశం కాదని రానున్న పరిస్థితులను ముందుగానే అర్థం చేసుకుని నష్టాలను నివారించేందుకు ప్రజల్లో అవగాహన ఆత్మస్థైర్యం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ ఏడాది వర్షపాతం లోటు నదులు వాగులు వంకల్లో తగ్గిన నీటి ప్రవాహాలు రిజర్వాయర్లలో పరిమిత నీటి నిల్వల కారణంగా భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో బోర్ల నుంచి నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చడం ప్రధాన సవాలుగా మారే అవకాశం ఉందన్నారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించుకోవాలని నీటి వృథాను నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి గోదావరి నీటిని నిల్వ చేయడం ద్వారా రానున్న వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. ఇంజినీరింగ్ అధికారుల సూచనల మేరకు ఆనకట్టపై సుమారు ఒక మీటర్ ఎత్తున ఇసుక బస్తాల పొరలను ఏర్పాటు చేసి దాదాపు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ నీటి నిల్వ ద్వారా తాగునీటి అవసరాలకు అవసరమైన నీటిని అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సాధారణంగా వేసవిలో గోదావరిలో నీటి ప్రవాహం తగ్గిపోయే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే నీటిని నిల్వ చేయడం అవసరమని తెలిపారు. ఆనకట్టపై ఇసుక బస్తాల ఏర్పాటు పనులను వేగవంతం చేసేందుకు రోజుకు 10 వేల నుంచి 15 వేల బస్తాలను ఏర్పాటు చేసేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సుమారు లక్షన్నర ఇసుక బస్తాలు అవసరం అవుతున్నాయన్నారు. అవసరాన్ని బట్టి కార్మికుల సంఖ్యను పెంచి పనులకు ఆటంకం కలగకుండా అదనపు పడవలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాతావరణ శాఖ వర్ష సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ గోదావరి ప్రవాహంలో వచ్చే మార్పులకు అనుగుణంగా పనులు నిర్వహించాలని ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిసి ప్రవాహం పెరిగినప్పటికీ చేపట్టిన పనులకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే నీటి నిల్వలను కాపాడుకోవడం అత్యంత అవసరమని మంత్రి స్పష్టం చేశారు. భద్రాచలంతో పాటు ఇతర ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి పంపిణీని సమన్వయంతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆనకట్ట వద్ద నీటిని నిల్వ చేస్తూనే అవసరమైన ప్రాంతాలకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఒక టీఎంసీ నీటి నిల్వ లక్ష్యాన్ని సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు రబీ సాగులో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు భూగర్భ జలాల లభ్యత విద్యుత్ సరఫరా పరిస్థితులను అంచనా వేసుకుని అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని కోరారు. తక్కువ నీటితో పండే కూరగాయలు చిరుధాన్యాలు పప్పుధాన్యాలు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భూమిలో ఉన్న తేమ నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని అధిక నీటి అవసరం ఉండే పంటల సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో అందుబాటులో ఉన్న గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టుకు నీటిని అందించడంతో పాటు వైరా లంకసాగర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తుమ్మల చెరువు, సింగభూపాలం, అన్నదైవం, మూకమామిడి వంటి చెరువులను నింపడం ద్వారా భూగర్భ జలాల పెంపు పశువులకు నీటి లభ్యత రైతుల సాగు అవసరాలకు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన విద్యుత్‌ను అందించడంతో పాటు పండించిన పంటలను కొనుగోలు చేయడం రైతు భరోసా వంటి సహాయక చర్యలను కొనసాగిస్తూ రైతాంగానికి అండగా నిలుస్తున్నామని మంత్రి తెలిపారు. రానున్న కాలంలో కరువు పరిస్థితులు ఏర్పడే ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అఖిలపక్షంతో చర్చించి అవసరమైన సహాయ సహకారాల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలని మంత్రి సూచించారు. పంట కాలువల మరమ్మతులు చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చెరువుల్లో పూడిక తీత గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గ్రామీణ ఉపాధిని పెంచడంతో పాటు భవిష్యత్తులో నీటి వనరులను మెరుగుపరుచుకోవచ్చన్నారు. పశువులకు అవసరమైన చోట అడవి జంతువులకు కూడా నీటి లభ్యత కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొంటూనే భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. నీటి పొదుపు విద్యుత్ పొదుపు ప్రజారోగ్య పరిరక్షణపై గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి కోరారు. రైతు వేదికలు గ్రామసభల ద్వారా రైతులకు వాతావరణ పరిస్థితులు పంటల ఎంపిక నీటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ ఉద్యానవన పట్టు పరిశ్రమ రెవెన్యూ శాఖల అధికారులు గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సూచనలు అందించాలని ఆదేశించారు. రానున్న కాలంలో నీటి కొరత తీవ్రం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. నీటి వనరుల పరిరక్షణ తాగునీటి పొదుపు రైతులకు అవగాహన కల్పించడం వంటి అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసే లక్ష్యాన్ని సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ, అమ్మగారి పల్లి సర్పంచ్ కవిత, సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులు పీఎం రహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్

**ఉద్యమపోరు,వరంగల్, అక్టోబర్ 25 :** రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య చికిత్స అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రహత్ (PM RAHAT – Prime Minister Road Accident Victim's Hospitalisation and Assured Treatment) పథకాన్ని అర్హులైన బాధితులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో మొత్తం 63 ఎంప్యానెల్డ్ ఆసుపత్రుల్లో ఈ పథకం కింద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పథకం నిబంధనలకు అనుగుణంగా అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులు గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు, ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు చేసిన సూచనలు:**

- రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు కాల్ చేయాలి.
- క్షతగాత్రులను వీలైనంత త్వరగా సమీపంలోని ఎంప్యానెల్డ్ ఆసుపత్రికి తరలించేందుకు సహకరించాలి.
- పథకం కింద వైద్య సేవలు పొందేందుకు ఆసుపత్రి సిబ్బందిని సంప్రదించి, అవసరమైన వివరాలను అందించాలి.
- రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించి, పోలీసులకు, వైద్య సిబ్బందికి సహకరించాలి.



రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు పీఎం రహత్ పథకంపై అవగాహన పెంపొందించుకుని, అర్హులైన బాధితులకు ఈ పథకం ప్రయోజనాలు అందేలా సహకరించాలని ఆమె కోరారు.

# వర్ధన్నపేట ఎస్‌హెచ్‌ఓగా భోగం ప్రవీణ్ బాధ్యతల స్వీకరణ



**ఉద్యమపోరు, వరంగల్ / వర్ధన్నపేట, అక్టోబర్ 25 :** వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై భోగం ప్రవీణ్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అడుప రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కర్క సోమిరెడ్డి, జిల్లా నాయకుడు కొండేటి సత్యం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పెందోట పవన్ (మహంత్), సీనియర్ నాయకులు నాంపల్లి యాకయ్య, పెద్దూరి రాజు, సంపత్, దుర్గయ్య, తేజ నాయక్, నార్య రాము, కార్తీక్, మచ్చ రాజు, శ్రీరాముల సంపత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన ఎస్‌హెచ్‌ఓకు నాయకులు అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల ఐక్యతే బలం.. హక్కుల సాధనకు ఐక్య పోరాటం



**ఉద్యమపోరు, నిజామాబాద్ జిల్లా / పోతంగల్, అక్టోబర్ 25 :** నిజామాబాద్ జిల్లా TUWJ యూనియన్ అధ్యక్షుడు ఎడ్ల సంజు పోతంగల్ ఉమ్మడి మండలాల ప్రెస్‌క్లబ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గంధపు దత్తు, సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎడ్ల సంజు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఐక్యతను బలోపేతం చేసుకుంటూ, పరస్పర సహకారంతో పనిచేసినప్పుడే తమ సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయగలరని అన్నారు.జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం సంఘటితంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోతంగల్ ఉమ్మడి మండలాల ప్రెస్‌క్లబ్ సభ్యులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడిగా కాట్రగడ్డ సతీష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక

- సీనియారిటీ, నిజాయితీకి గుర్తింపు.. అభినందించిన బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్



**ఉద్యమపోరు, ములుగు, అక్టోబర్ 25 :** ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కాట్రగడ్డ సతీష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్ శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగ రవి యాదవ్ మాట్లాడుతూ.. సతీష్ బాబు సీనియారిటీ, నిజాయితీ, సేవా దృక్పథాన్ని గుర్తించిన జిల్లా రైస్ మిల్లర్ల యజమానులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరమన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం రైస్ మిల్లర్ల యజమానులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. రైతులు, రైస్ మిల్లర్ల మధ్య సమన్వయకర్తగా సతీష్ బాబు కీలక పాత్ర పోషించాలని వంగ రవి యాదవ్ ఆకాంక్షించారు. రైతులకు, మిల్లర్లకు ఎదురయ్యే సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షర్ఫుద్దీన్, పీఏసీఎస్ డైరెక్టర్ బోయినీ రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుండెబోయిన రమేష్, ములుగు మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి బోడ రఘు, కిసాన్, బీసీ సెల్ ములుగు పట్టణ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, గందె రాజు, మైనారిటీ సెల్ ములుగు మండల మాజీ అధ్యక్షుడు సయ్యద్ షకీల్ అహ్మద్, కార్మిక విభాగం ములుగు మండల అధ్యక్షుడు గూడెల్లి ఓదెలు, కాంగ్రెస్ నాయకులు ఓడ రాజు, గుంటోజు నిరంజన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్!

- మూడు మండలాల బూత్ లెవల్ ఏజెంట్లతో మాలోత్ కవిత, డీఎస్ రెడ్యా నాయక్ సమావేశం!



**ఉద్యమపోరు, మరిపెడ, అక్టోబర్ 25 :** వరంగల్– ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేశారు. ఆదివారం మరిపెడ, చిన్నగూడూరు, సీరోల్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లతో నవీన్ సార్ గెస్ట్ హౌస్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి, బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు హాజరయ్యారు.పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం, అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించడం, బూత్ స్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయడం వంటి అంశాలపై నాయకులు చర్చించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన పట్టభద్రులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐటీడీఏ గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

- ఐటీడీఏ పీఓ బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ



**ఉద్యమపోరు, భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 25 :** భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ తెలిపారు.గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు. సంబంధిత అధికారులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాలకు తప్పనిసరిగా హాజరు కావాలని వారు పేర్కొన్నారు.

# వర్షాభావంలో కందిపంట రక్షణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు

- పూత రాలకుండా పోషకాల వినియోగం
- పురుగుల నివారణపై అవగాహన అవసరం




**ఉద్యమపోరు, షాబాద్, అక్టోబర్ 25 :** ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల్లో కందిపంటను కాపాడుకునేందుకు రైతులు సమగ్ర పోషక యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర సూచించారు.పూత రాలకుండా ఉండేందుకు పొటాషియం నైట్రేట్, బోరాన్ వంటి పోషకాలను వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వినియోగించాలని తెలిపారు. పంటలో తేమ సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.కందిపంటను ఆశించే శనగ పచ్చపురుగు, మారుకా మచ్చల పురుగులను తొలిదశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వేప ఆధారిత మందులు, పక్షి ఆకర్షణ కర్రలను వినియోగిస్తూ, పురుగుల ఉధృతిని బట్టి సిఫారసు చేసిన మందులను మాత్రమే పిచికారీ చేయాలన్నారు. మందుల లేబుల్‌పై సూచించిన మోతాదులు, భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని విజయచంద్ర పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదును వేగవంతం చేయాలి

- పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెరం వెంకటేశ్వర్లు
- గ్రామపంచాయతీలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి
- ఎల్ నినో ప్రభావంతో రైతులు ఆరుతడి పంటలు పండించాలి.





**ఉద్యమపోరు, పినపాక్లి, అక్టోబర్ 25 :** పినపాక: ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెరం వెంకటేశ్వర్లు సూచించారు. ఏడూళ్ళ బయ్యారం క్రాస్‌రోడ్డులోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజూ ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, డిగ్రీ పూర్తిచేసిన యువతను గుర్తించి ఓటరు నమోదుకు సహకరించాలని కోరారు. నవంబర్ 06 తారీకు వరకు ఓటు హక్కు నమోదు చేసుకునే అవకాశం కలదని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ కోసం తమ వంతు సహాయాన్ని అందించాలని కోరారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సర్పంచులు, ఉపసర్పంచులకు సూచించారు.గ్రామపంచాయతీలలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి, నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు, గ్రామాభివృద్ధి, రైతుల అవగాహన కార్యక్రమాల్లో నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో డిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడా రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకట్రెడ్డి, మాజీ సర్పంచ్ తోలెం కళ్యాణి, దిశా కమిటీ సభ్యులు మద్దెల సమ్మయ్య, సర్పంచులు వెంకటేష్, అలివేలు, బాబురావు, శివశంకర్, అనిత, ఉమామహేశ్వరి, స్వప్న, సుహాసిని, సింధు, నాగ కుమారి, భవతి, చందర్రావు, ఉప సర్పంచ్లు రాజేష్, రామ్మోహన్, శిరీష, నవీన్, లెనిన్, సందీప్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మొదలైన వారు పాల్గొన్నారు.

# యువ మేదరి మహేంద్ర సంఘానికి నూతన సారథ్యం.

- అధ్యక్షుడిగా ఒడిపెల్లి రాజేష్.
  ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్.
- సంఘ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేస్తాం
  : నూతన కార్యవర్గం



**ఉద్యమపోరు, జన్నారం, అక్టోబర్ 25 :** యువ మేదరి మహేంద్ర సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. సంఘ సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఒడిపెల్లి రాజేష్,ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా చింత రమణ, ప్రచార కార్యదర్శిగా వెంకటేష్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి సంఘ సభ్యులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మహేంద్ర సంఘాన్ని మరింత బలోపేతం చేసి,రాబోయే రోజుల్లో సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. సంఘ సభ్యుల సంక్షేమం, ఐక్యత, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు.ఐక్యతే బలం అభివృద్ధే లక్ష్యం అనే నినాదంతోమహేంద్ర సంఘాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం సమష్టి కృషి చేయాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. యువతను సంఘ కార్యకలాపాల్లో మరింత భాగస్వామ్యం చేస్తూ, సంఘ ఐక్యతను కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని సూచించారు.ఈ ఎన్నికల కార్యక్రమంలో మహేంద్ర సంఘం అధ్యక్షులు ఎమ్మార్ నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరి నర్సయ్య, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూరినేని కొండయ్య, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సంద గోపాల్, మాజీ గౌరవ అధ్యక్షులు పర్ల శంకర్,మాజీ అధ్యక్షులు సంద కృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి చిలువేరి సుధీర్ కుమార్, మదిరె సతీష్, కనికరపు రాకేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి చిరునామా. సేవలో స్నేహబంధం.

- చింతగూడ గ్రామపంచాయతీకి 2001–2006 మిత్రబృందం ఫ్రీజర్ విరాళం
- సేవే ధర్మంగా. సహాయమే లక్ష్యంగా ముందడుగు. గ్రామ ప్రజల అవసరాలకు అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు.




**ఉద్యమపోరు, జన్నారం, అక్టోబర్ 25 :** స్నేహం కేవలం జ్ఞాపకాలకే పరిమితం కాకుండా సమాజ సేవకు స్ఫూర్తిగా నిలవాలి అనే గొప్ప సంకల్పంతో చింతగూడ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 2001–2006లో విద్యనభ్యసించిన మిత్రబృందం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చింది.గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో ఉపయోగపడేలా చింతగూడ గ్రామపంచాయతీకి ఫ్రీజర్‌ను విరాళంగా అందించి తమ ఔదార్యాన్ని చాటుకుంది.స్నేహబంధానికి సేవా స్ఫూర్తి తోడైతేసమాజానికి తమ వంతు సహకారం అందించాలనే సదుద్దేశంతో మిత్రబృందం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంది. చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్న కుటుంబానికి గొప్ప అండగా నిలుస్తుందనే మానవతా సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.స్నేహం. మానవత్వం. సేవాభావం. అనే మూడు విలువలను కలగలిపి చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామానికి ఉపయోగకరంగా ఉండాలని మిత్రబృందం ఆకాంక్షించింది. భవిష్యత్తులోనూ గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన మిత్రులందరికీ, గురువులందరికీ 2001–2006 మిత్రబృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ఈ సేవా కార్యక్రమానికి అవకాశం కల్పించిన చింతగూడ గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మన స్నేహం చిరకాలం నిలవాలి.మన సేవ గ్రామాభివృద్ధికి బాటలు వేయాలి.మన మిత్రబృందం ఆపన్న హస్తం మరెన్నో సేవా కార్యక్రమాలకు నాంది కావాలి అని మిత్రబృందం ఆకాంక్షించింది.స్నేహం నుంచి సేవకు.సేవ నుంచి సమాజ ప్రగతికి!ఎన్నో ఏళ్ల క్రితం పాఠశాల ప్రాంగణంలో మొదలైన స్నేహబంధాన్ని నేటికీ కొనసాగిస్తూ, అదే స్ఫూర్తితో సమాజానికి తిరిగి సేవ చేయాలనే ఆలోచనతో మిత్రబృందం చేపట్టిన ఈ కార్యక్రమం సేవకు సరికొత్త నిర్వచనంగా నిలిచింది.

# పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన....

## బి జె పి డివిజన్ ఇంచార్జి సంధిళ్ల రమేష్ గౌడ్



**ఉద్యమపోరు, నేరేడ్‌మెట్, అక్టోబర్ 25** గోకుల్‌నగర్, కాకతీయనగర్ డివిజన్‌లో పట్టభద్రుల శాసనమండలి ఓటరు నమోదు కార్యక్రమం బతకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జి సందిల రమేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు జగదీష్ చారి, లింగారావు, ప్రశాంత్, పరమేష్, అనిల్ గౌడ్, ధనరాజ్ గౌడ్, సుశాంత్, నరేందర్, శివ రెడ్డితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండ

- **హమాలీలకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు, ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాల కల్పనకు కృషి: మంత్రి వివేక్ వెంకటస్వామి**
- **కార్మికుల కనీస వేతనాల పెంపునకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**




**ఉద్యమపోరు, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 25 :** హమాలీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు ఈఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) వంటి సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి. గార్డెన్‌లో నిర్వహించిన హమాలీ వర్కర్స్ అసోసియేషన్ (హెచ్ఎండబ్ల్యూఏ) దశాబ్ది వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

### కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని రంగాల కార్మికులకు న్యాయం జరిగేలా కనీస వేతనాల పెంపునకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్మికుల కనీస వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని, ఈ అంశంపై ఎమ్మెల్సీ ప్రొఫెసర్ పి. కోదండరాం చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. కార్మికులతో తమ కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉందని వివేక్ వెంకటస్వామి తెలిపారు. తన తండ్రి కాకా వెంకటస్వామి కార్మికుల సంక్షేమం కోసం చేసిన సేవలను గుర్తుచేశారు. గతంలో గోదాముల నిర్మాణ సమయంలో ప్రమాదానికి గురైన హమాలీ కార్మికుడికి తమ విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. కార్మికుల ఆదరణ, అభిమానాల వల్లే తాము ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు.

### ఎఫ్‌సీఐ కార్మికుల సమస్యలపై పోరాడాలి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్‌లో గళమెత్తాలని మంత్రి కోరారు. సింగరేణి కార్మికుల పెన్షన్ల కోసం పోరాడినట్లుగానే ఎఫ్‌సీఐ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం తెలంగాణలో బోర్డు ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ పి. కోదండరాం, హమాలీ వర్కర్స్ సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలైనా వెలగని సెంట్రల్ లైటింగ్!

- **ఇటీవల కారు ప్రమాదం.. పలువురికి గాయాలు**
- **చీకట్లో ప్రయాణం.. ప్రమాదాల భయంతో గ్రామస్తుల ఆందోళనఆర్ అండ్ బీ అధికారుల తీరుపై ప్రజల అసహనం**





**ఉద్యమపోరు, పెద్దపల్లి జిల్లా / రామగిరి, అక్టోబర్ 25 :** రామగిరి మండలంలోని సింగరేణి ప్రభావిత ముంపు గ్రామమైన రాజాపూర్‌లో కొత్త రహదారి నిర్మాణం పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్నా సెంట్రల్ లైటింగ్ వెలగడం లేదు. దీంతో రాత్రివేళల్లో రహదారి చీకటిమయంగా మారి ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై వెలుతురు లేకపోవడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇదే రహదారిపై జరిగిన కారు ప్రమాదంలో పలువురు గాయపడటంతో స్థానికుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఈ ఘటన జరిగినా సంబంధిత అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్‌ను అందుబాటులోకి తీసుకురాకపోవడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో వాహనదారులు రహదారిపై ప్రయాణించాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని, చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

### సింగరేణి అధికారులకు ఆర్ అండ్ బీ అధికారుల వత్తాసా?

సెంట్రల్ లైటింగ్ సమస్యపై ఆర్ అండ్ బీ అధికారులు గతంలో స్పందించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సింగరేణి అధికారులకు ఆర్ అండ్ బీ అధికారులు వత్తాసు పలుకుతున్నారా? అంటూ గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ తెలియాల్సి ఉంది.

### మరో ప్రమాదం జరగకముందే స్పందించాలి

ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కొత్త రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, రాత్రివేళల్లో ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మరో ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించకముందే అధికారులు సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మాదిగ ఉద్యమకారుడికి చేయూత

- **సాతూరి వెంకన్నకు పరామర్శ.. మెరుగైన వైద్యం అందించేందుకు నాయకుల కృషి**




**ఉద్యమపోరు, హనుమకొండ / ఎల్కతుర్తి ,అక్టోబర్ 25 :** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన మాదిగ ఉద్యమకారుడు సాతూరి వెంకన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. వెంకన్నతో పాటు ఆయన భార్య కూడా మాదిగ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. ఉద్యమానికి సేవలందించిన వారికి మాదిగ సమాజం అండగా ఉంటుందని తెలిపారు. వెంకన్నకు మెరుగైన వైద్యం అందించేందుకు సంబంధిత నిమ్స్ వైద్యులతో మాట్లాడి అవసరమైన చికిత్స అందించాలని కోరినట్లు వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి సహకారంతో అవసరమైన వైద్య సాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. వెంకన్న కుటుంబానికి నిత్యావసర బియ్యం అందజేశారు. చికిత్సకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ సలహాదారు, పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు కొమ్ముల బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జనార్ధన్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కవ్వాంపల్లి రవి, నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ వార్డులో డ్రైనేజీ శుభ్రత పనులు

- **పారిశుధ్య మెరుగుదలకు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు చర్యలు**



**ఉద్యమపోరు, పెద్దపల్లి జిల్లా / మంథని, అక్టోబర్ 25 :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి 4వ వార్డులో డ్రైనేజీ శుభ్రత పనులు చేపట్టారు. ఆదివారం కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. వార్డులో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టారు.ఈ సందర్భంగా డ్రైనేజీ శుభ్రత పనులకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డికి కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డులో పారిశుధ్య సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించడంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని కౌన్సిలర్ పేర్కొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి డాక్టర్ రమేష్ ఆర్థిక సహాయం

- **అంత్యక్రియలు, దాన సంస్కారాల ఖర్చుల కోసం రూ.11,500 అందజేత**



**ఉద్యమపోరు, నిజామాబాద్ జిల్లా / పోతంగల్, అక్టోబర్ 25 :** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కోడిచెర్ల గ్రామానికి చెందిన బ్యాగరీ రమేష్ ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న డాక్టర్ రమేష్ మానవత్వంతో ముందుకొచ్చి, అంత్యక్రియలు, దాన సంస్కారాల ఖర్చుల కోసం తన వాట్సాప్ ద్వారా రూ.11,500 ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ రమేష్‌ను గ్రామస్థులు అభినందించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి తోడుగా నిలవడం మానవత్వానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, ఎస్. కృష్ణ, సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ముండే కవిత, ఇర్వంత్, పర్సా బాలుగొండ, కొప్పుల గంగారం, పెద్ద గంగారం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం.. నీటిని పొదుపుగా వాడుకోవాలి!

- **ప్రతి ఇంటి నల్లా ట్యాప్‌ల పరిశీలననీటి వృథాను అరికట్టాలని సర్పంచ్ కల్లూరు సంధ్య బజరంగ్ సూచన**



**ఉద్యమపోరు, పోతంగల్, అక్టోబర్ 25 :** ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని పోతంగల్ గ్రామ సర్పంచ్ కల్లూరు సంధ్య బజరంగ్ సూచించారు. నీటి వృథాను అరికట్టే చర్యల్లో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటి నల్లా కుళాయిలను ఆమె స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇంటి నల్లా కుళాయిలకు తప్పనిసరిగా మూతలు ఏర్పాటు చేసుకోవాలని, వాటి నుంచి నీరు వృథాగా కారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి కొరతను నివారించడం ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగిస్తూ, నీటి సంరక్షణలో గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నీటి ప్రతి చుక్కను విలువైనదిగా భావించి వృథాను అరికట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గులాం నబీ, పంచ్ రెడ్డి అనిల్, పుల్కంటి సాయిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి

## : ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాలకూరి నాగరాజు గౌడ్, హెండిగ మధు, దుర్గ, శివ

**ఉద్యమపోరు, ఘట్కేసర్, అక్టోబర్ 25 :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత పద్దెనిమిది సంవత్సరాలుగా శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడం ఆనందంగా ఉండన్నారు. ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, భక్తులు, యువకులు, మహిళలు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలు ఆనందకర జీవనం సాగించడం లో పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివనీ, వారి సేవలకు గానూ గత పది సంవత్సరాలుగా అందించినట్లుగానే పన్నెండు మంది పారిశుధ్య కార్మికులకు ఈ సంవత్సరం కూడ నూతన వస్త్రాలను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాలకూరి నాగరాజు గౌడ్,




హెండిగ మధు, దుర్గ, శివ, చందు తదితరులు పాల్గొన్నారు.

# బసవరాజ్ శ్రీనన్న అంటే ఒక ప్రభంజనం

- పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు
- నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం
- మెగా ఫ్యామిలీకి అత్యంత ఆప్తుడు మా మెగాస్టార్ చిరంజీవి స్నేహితుడు
- జనసేన పార్టీ షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్, అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్
- తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ నీ కలిసిన మెగా అభిమానులు, జనసేన పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు




**ఉద్యమపోరు, షాద్ నగర్, అక్టోబర్ 25 :** బసవరాజ్ శ్రీనివాస్ అంటే ఒక ప్రభంజనమని బిఎస్ఎస్ఎఫ్ సంస్థను స్థాపించి చైర్మన్ గా ఉంటూ కరోనా టైం నుండి ఇప్పటివరకు నిరంతరం ఎంతోమంది పేద ప్రజల కోసం సహాయం చేస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న ఏకైక నాయకుడు తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ అని షాద్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్,అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ గా బసవరాజ్ శ్రీనివాస్ నియమితులై తొలిసారి గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మీదుగా వెళుతున్న సందర్భంలో రాజు నాయక్ ఆధ్వర్యంలో బసవరాజ్ శ్రీనివాస్ నీ కలిసిన జనసేన పార్టీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మెగా అభిమానులు ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ..ప్రజాసే



వలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం నీతి,నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని అన్నారు.బసవరాజ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నడవడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని అన్నారు.కష్టకాలంలో కరోనా టైంలో ఎంతోమంది కి తమ ట్రస్టు ద్వారా పేద ప్రజలని ఆదుకున్న గొప్ప మనసున్న వ్యక్తి బసవరాజ్ శ్రీనివాస్ అన్నారు.అంత మంచి మనసున్న గొప్ప వ్యక్తి నీ తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అశ్రఫ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రూప్లా నాయక్,మెగా అభిమాని పరమేష్ తో పాటు జనసేన పార్టీ నాయకులు రామకృష్ణ,పాత్రిగంటి బాలరాజ్,ఓరుగంటి రమేష్,పిట్టల మహేష్,మహేష్,భాస్కర్ నాయక్,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రారంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

- డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- సైబర్ సెల్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్...

**ఉద్యమపోరు, సంగారెడ్డి, అక్టోబర్ 25 :** ఐపీఎస్ ఆదేశాల మేరకు రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులకు డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలు తదితర సైబర్ నేరాల గురించి వివరించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజల అవసరాలు, అత్యాశ, భయాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసాలు, లోన్ యాప్ మోసాలు, ఇతరుల పేరుతో మోసాలకు పాల్పడే ఇంపర్సనేషన్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీ (OTP), పిన్ (PIN), సీవీవీ (CVV), పాస్‌వర్డ్‌లు, యూపీఐ పిన్ (UPI PIN) వంటి రహస్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. బ్యాంకు అధికారులు లేదా పోలీసుల పేరుతో ఫోన్ చేసే వ్యక్తులను నమ్మి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను వెల్లడించవద్దని తెలిపారు. డిజిటల్ చెల్లింపులు చేసేటప్పుడు నగదు సరైన వ్యక్తికి లేదా ఖాతాకు వెళ్తుందో నిర్ధారించుకున్న తర్వాతే లావాదేవీ పూర్తి చేయాలని సూచించారు.భారీ డిస్కౌంట్లు, ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. గుర్తుతెలియని వెబ్‌సైట్లు లేదా వ్యక్తులకు ముందస్తుగా నగదు చెల్లించకుండా, విశ్వసనీయమైన ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్, క్రిప్టోకరెన్సీ, షేర్ మార్కెట్ ఆఫర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత వ్యక్తులు, సంస్థల విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించాలని, అధిక లాభాల ఆశతో తొందరపడి డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని తెలిపారు.పోలీసులు, సీబీఐ, కస్టమ్స్ లేదా ఇతర ప్రభుత్వ అధికారుల పేరుతో ఫోన్ లేదా వీడియో కాల్ చేసి,
కేసులు, అరెస్టు లేదా చట్టపరమైన చర్యల పేరుతో భయపెట్టి డబ్బులు డిమాండ్ చేస్తే నమ్మవద్దని సూచించారు. చట్టబద్ధమైన విచారణ పేరుతో వీడియో కాల్‌లోనే అరెస్టు చేసినట్లు బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు కుటుంబ సభ్యులు,








స్నేహితులు, ఇతర విద్యార్థులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో సైబర్ సెల్ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్,రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం.

- గడ్డి అన్నారం డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీ వివేకానంద నగర్ బస్ స్టాప్ లో ఐదవ రోజు ఉచిత పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం



**ఉద్యమపోరు, గడ్డి అన్నారం, అక్టోబర్ 25 :** మద్దెల సునీల్ బాబు, అధ్యక్షులు – గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,మహబూబ్‌నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం ఐదవ రోజు కొనసాగుతోంది.ఈ సందర్భంగా మద్దెల సునీల్ బాబు,మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నవంబర్ 2023 నాటికి డిగ్రీ లేదా ఆపై విద్యార్హత పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నమోదు కార్యక్రమం ఉచితంగా నిర్వహించబడుతున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందర్ యాదవ్, సాయికిరణ్ డింపు,రాము, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్





**ఉద్యమపోరు, మంథని, అక్టోబర్ 25 :** మంథని పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, ఎల్లంకి వంశీధర్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. క మాన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు తండ్రి వైనాల సాంబయ్య, బోయినిపేటకు చెందిన సొల్ల లక్ష్మి, బేగంపేటకు చెందిన ముత్తే అరవింద్ కళ్యాణ్, అంబేద్కర్ నగర్‌కు చెందిన బూడిద శంకర్ కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జంభోజు సమ్మయ్య, గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండా రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితుడికి మంత్రి శ్రీధర్‌బాబు భరోసా

- చికిత్స కోసం 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత



**ఉద్యమపోరు, మంథని, అక్టోబర్ 25 :** మంథని పట్టణానికి చెందిన పెండ్యాల రామ్ కుమార్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50 వేల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. చికిత్స కోసం 2 లక్షల 50 వేల ఎల్ఓసీ మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర సేవికా సమితి విజయదశమి ఉత్సవాల్లో పాల్గొన్న

## - మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి






**ఉద్యమపోరు, బి.యన్ రెడ్డి నగర్, అక్టోబర్ 25 :** దిల్‌సుఖ్‌నగర్ భాగ్ రాష్ట్ర సేవికా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన విజయదశమి ఉత్సవాల్లో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ "క్షణం క్షణం మన కణం కణం దేశమాతకై సమర్పణం" అనే నినాదంతో, దేశభక్తి మరియు సేవాభావమే లక్ష్యంగా ఈ ఉత్సవాలను నిర్వహించారు.సమాజ నిర్మాణంలో సాంస్కృతిక విలువలను కాపాడటంలో రాష్ట్ర సేవికా సమితి చేస్తున్న కృషిని అభినందించారు.మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని, దేశభక్తిని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి.. చివరి తేదీ నవంబర్ 6..

- అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఫారం-18 ద్వారా నమోదు చేసుకోవాలి: బీజేపీ నాయకులు పెరమోని నరేష్ యాదవ్..

**ఉద్యమపోరు, మహేశ్వరం, అక్టోబర్ 25 :** హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ జల్‌పల్లి 65వ డివిజన్ నాయకులు పెరమోని నరేష్ యాదవ్ పిలుపునిచ్చారు..ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ప్రజాస్వామ్య హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మామిడిపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేయడంతో పాటు, ప్రజాస్వామ్యబద్ధంగా తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులు సంబంధిత ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి అర్హులైన వారు సంబంధిత నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఓటు ఒక ముఖ్యమైన సాధనమని పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా, రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో కృషి చేయాలని కోరారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, చివరి తేదీ వంటి వివరాలను అధికారికంగా నిర్ధారించుకుని దరఖాస్తు చేసుకోవాలని పెరమోని నరేష్ యాదవ్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదుపై అవగాహన పెంచుకుని, ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికలపై యువతరం దృష్టి సారించాలి

## :ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.





**ఉద్యమపోరు, రాజేంద్రనగర్, అక్టోబర్ 25 :** రాజేంద్రనగర్ సర్కిల్ సంబందించిన యూత్ నాయకులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమావేశం దానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాక్కడి శివచరణ్ రెడ్డి,జిల్లా యూత్ నాయకుడు కొండకల నరేందర్ రెడ్డి,నియోజకవర్గం అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో యుత్ పెద్ద ఎత్తున విచ్చేశారు.అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన యువతకు నియామక పత్రాలు అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేశ భవిష్యత్తు యూవత చేతుల్లో ఉంది,యువత అందరూ కలసి కట్టుగా ఉండి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటరు నమోదును ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దనుజాయ్,ప్రేమ గౌడ్,సినీయర్ నాయకులు వెంకటేష్,లక్సమారెడ్డి,శ్రీను,గటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శత్రువులను కూడా ఏకం చేయగల శక్తి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి శక్తి

**ఉద్యమపోరు, మహేశ్వరం, అక్టోబర్ 25 :** జరుగుతున్న పరిణామాలనుగమనిస్తూ ఉంటే మన అన్న... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పేరు వింటేనే ఢిల్లీ గడ్డ రాజకీయ దొంగలు గల్లీ రాజకీయ దొంగలు అందరూ ఏకమవుతారు మన అన్న దెబ్బ ఎలాంటిదో తెలుసాఅన్న దెబ్బ అంటే లాఠీ దెబ్బ కాదు... అది ఆలోచన దెబ్బ అన్న దెబ్బ అంటే తుపాకీ దెబ్బ కాదు అది న్యాయం కోసం వేసే అడుగు దెబ్బ30 ఏళ్లు... 30 ఏళ్లుగా ఒక్క మనిషి, ఒక్క కుటుంబం కోసం కాదు, ఒక జాతి మొత్తం కోసం నిద్రలేని రాత్రులు గడిపాడు. కాళ్లకు చెప్పులు కూడా లేకుండా, ఎండనకా వాననకా పల్లె పల్లె తిరిగాడు.ఆయన అడిగింది ఏమిటిబంగ్లాలు అడిగాడా బంగారం అడిగాడా కాదు మాకు రావాల్సిన వాటా మాకివ్వండి అని అడిగాడు. రాజ్యాంగం మాకిచ్చిన హక్కును మాకివ్వండి అని అడిగాడు.ఇలా అడుగుతూ ఉంటే మన జాతిలో ఉన్న బానిసలకు మన జాతిలో ఉన్న జాతి ద్రోహులకు మన జాతిలో ఉన్న కట్టప్పలకు మంద కృష్ణ మాదిగ అన్న అంటే ప్రపంచంలో ఎక్కడ లేని భయం పుట్టుకొస్తుంది ఎందుకంటే. నిజం మాట్లాడే వాడిని చూసి అబద్ధం భయపడుతుంది. న్యాయం కోసం నిలబడే వాడిని చూసి అన్యాయం వణికిపోతుంది. ఈ రోజు చూడండి ఎన్నికలప్పుడు ఒకరి నొకరు తిట్టుకునే. నాయకులంతా మన అన్న వర్గీకరణ అనే మాట అనగానే ఎలా ఒక్కటైపోతారోఅందరూ దొంగలే....ఎందుకంటే వాళ్లకు తెలుసు... ఈ మాదిగోడి నోరు తెరిస్తే లక్షల గొంతులు తెరుచుకుంటాయని! ఈ మందకృష్ణ అన్న అడుగు ముందుకు వేస్తే, వెనక కోటి మంది మాదిగ బిడ్డలు నడుస్తారనివాళ్లు ఒక్కటవ్వడం మన బలహీనత కాదు అదే మన గెలుపుకు నిదర్శనం! పులిని చూసి జింకలన్నీ ఒకటైనట్టుమన అన్న పులి గర్జనకు వాళ్లంతా గజగజ వణికి ఒకచోట చేరతారు. కానీ శత్రువులు వాళ్లు మర్చిపోయిన విషయం ఒకటుంది.మనది 30 ఏళ్ల ఉద్యమం కాదు300 ఏళ్ల ఆకలి. మనది ఒక వ్యక్తి పోరాటం కాదుఒక జాతి మొత్తం ఆత్మగౌరవ పోరాటం.అందుకే తమ్ముళ్లు అన్న వెంట మనం ఇంకా గట్టిగా నిలబడాలి అన్నకు పద్మశ్రీ వచ్చింది అంటే అది ఆయనకు వచ్చిన గౌరవం కాదు మన జాతి మొత్తానికి వచ్చిన గుర్తింపుకొస మెరుపు.




...శత్రువులు ఎంత మంది ఏకమైనా న్యాయం ముందు ఓడిపోవాల్సిందే.ఎందుకంటే మన వైపు నిజం ఉందిమన వైపు మందకృష్ణ మాదిగ అన్న ఉన్నాడుజయహో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న..... (ఇట్లు. వై యాదగిరి. నేటి శుభోదయ. పత్రిక రిపోర్టర్ మహేశ్వరం నియోజకవర్గం. జల్ పల్లి గ్రామం):

# ఎం.ఏ. నగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు రామప్రభు బస్తీ బాట..



**ఉద్యమపోరు, శేరిలింగంపల్లి, అక్టోబర్ 25, :** ఎం.ఏ. నగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు రామప్రభు పర్యటించి, స్థానిక సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై కాలనీ పెద్దలు, ప్రజలు, యువ త తో చర్చించారు. ఈసందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భిక్షపతి,శేఖర్, రవీందర్, భీంరాజ్, సుమో రాజు, శ్రీశైలం, శ్రీను, అనిల్, అల్లావుద్దీన్, నరసింహ, శరత్, సంతోష్, వెంకటేష్, వేణుగోపాల్, గణేష్, మూర్తి, దశరథ్, రాములు, జగన్, మోహన్, మహేష్, శివ, చంద్రయ్య, లక్ష్మి ల తో పాటు ఏఆర్‌పీ టీమ్ సభ్యులు,కాలనీ పెద్దలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.కాలనీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# నిజామాబాద్ జిల్లా అభివృద్ధి పనులపై సీఎం రేవంత్ రెడ్డితో టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,

## ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమావేశం

- మాధవనగర్ రైల్వే బ్రిడ్జి,అర్సపల్లి ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు నిధులపై చర్చ
- రైల్వే బ్రిడ్జిలకు నిధుల మంజూరుకు సీఎం అంగీకారం



**ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 25 :** హైదరాబాద్తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమావేశమయ్యారు.ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి,నిజామాబాద్ జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,ఆర్మూర్ పట్టణ అభివృద్ధి పనులకు,నందిపేట్ సెజ్ లో పరిశ్రమల గురించి,పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టుల పురోగతిపై చర్చించి సమీక్షించారు.ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాలోని మాధవనగర్ రైల్వే బ్రిడ్జి,అర్సపల్లి ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు అవసరమైన నిధుల కేటాయింపు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ బ్రిడ్జిల నిర్మాణం పూర్తయితే ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు,ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని నేతలు వివరించారు.నేతల విజ్ఞప్తులపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాధవనగర్ రైల్వే బ్రిడ్జి,అర్సపల్లి ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు నిధుల మంజూరుకు అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు.ఈ రెండు బ్రిడ్జిల నిర్మాణం పూర్తయితే నిజామాబాద్ జిల్లా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు,ఆయా ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి,రాష్ట్ర కోఅపరటివ్ చైర్మన్ మోహన్ రెడ్డి,ఆర్మూర్ ఇన్చార్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి,బాల్కొండ ఇన్చార్ సునీల్ రెడ్డి,మాజి ఎమ్మెల్సీ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Bandari Srujana, on behalf of Sri Venkateswara Printing Solutions, Editor - Bandari Sumanth, is responsible for news selection under PRB act
prgi.gov.in RNI.TGTEL/26/A7716, # 19-212/3-3A, Narsampet, Warangal, Telangana, India - 506132, Cell : 7569337969 Email:udyamaporu@gmail.com